జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 13 జూలై 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## మన దేశ శక్తులు అవే

- 'మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను
- భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది
- అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం
- నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను : ప్రధాని మోదీ



## కుర్చీ అంత ఈజీగా దొరకదు

- చిక్కితే వదలొద్దు: డీకే శివకుమార్
- కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు
- ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు
- మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



## అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

- తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలి
- విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే
- మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం

## ఈనెల 15 16 సీఎం చంద్రబాబు

# ఢిల్లీ పర్యటన

- అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం
- మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్ లో పాల్గొననున్న సీఎం



**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్విని వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న - మిగతా3లో

## జనసేన నుంచి శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత బహిష్కరణ

- ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయి
- ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది.
- గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు జనసేన హై కమాండ్ తెలిపింది.



## తెలంగాణలో రెండురోజులు వానలు

25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

## పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?

- ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కుతో పాటు, నిరసన వ్యక్తం చేయడం అనేవి ఒక పునాది వంటివి.
- ప్రజలు తమ సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం కోరడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు
- కానీ, దురదృష్టవశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కులను, చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంది



## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం

# పెద్ద తప్పు

- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. 'కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. - మిగతా3లో



## విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి
- భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన

## మళ్లీ సీనియర్లకు

# కాల్



- ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు

**కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు పెరిగాయి. మార్పులు తప్పవని మొన్న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, వార్నింగ్‌ల తర్వాత మళ్లీ పెద్దోళ్లలో ఆశలు పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియారిటీ అని పక్కన పెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎప్పుడు బాధ్యతలను స్వీకరించినా ఖచ్చితంగా కొందరు కేబినెట్ లో ఉంటారు. గత మూడు సార్లు అదే జరిగింది. 1995, 1999, 2014 లో చంద్రబాబు కాబినెట్ ఆ ఫేస్ లే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ కూర్పులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు. సీఎం అంటే అదేనంటూ... చంద్రబాబు మంత్రివర్గం సమావేశంలో మరొక మాట కూడా అన్న విషయాన్ని సీనియర్ నేతలు గుర్తు చేస్తున్నారు. 1995 నాటి ముఖ్యమంత్రిని తనలో చూస్తారని చంద్రబాబు చెప్పడాన్ని బట్టి చూస్తే నాటి నుంచి అనేక మంది మంత్రులు యాక్టివ్ గా ఉండేవారు. మీడియా సమావేశాలు ఎప్పటికప్పుడు పెడుతూ అప్పటి ప్రతిపక్షాలపై విమర్శలు తీవ్ర స్థాయిలో చేసేవారు. సబ్జెక్ట్ పై అవగాహన ఉండటంతో అనర్గళంగా మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పేవారు. నీటిపారుదల శాఖ కాని, హోంశాఖ కానీ, విద్యుత్తు శాఖ కానీ, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ ఇలా అన్ని శాఖలపై - మిగతా3లో

# కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం పేరుతో ప్రజలను మోసం చేస్తోంది

**పాతపట్నం జూలై 12 ప్రజా జ్యోతి న్యూస్** ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో 'తల్లికి వందనం' కూడా ఒకటి అని, అయితే దాని అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. అర్హత నిబంధనలు (కొర్రీలు) పెట్టి లబ్ధిదారుల సంఖ్యను తగ్గించిందన్నారు. పత్రికాసమావేశంలో రెడ్డి శాంతి మాట్లాడుతూ, ఎన్నికల ముందు తాయిలాల హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత తన హామీలను విస్మరిస్తోందని మండిపడ్డారు. 'తల్లికి వందనం' పథకం విషయంలో ప్రభుత్వం కొత్తగా అర్హత నిబంధనలు (కొర్రీలు) విధించిందని, దీనివల్ల లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. "ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన పథకాలను ఇప్పుడు అమలు చేయడానికి ప్రభుత్వం చేతులెత్తేస్తోంది. 'తల్లికి వందనం' పథకం పేరుతో తల్లులను మోసం చేస్తోంది. అర్హత నిబంధనల పేరుతో అడ్డుగోడలు సృష్టించి, లబ్ధిదారుల సంఖ్యను తగ్గించి, పేద తల్లులకు తీరని అన్యాయం చేస్తోంది," అన్నారు. ఎన్నిలకు ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరుతో ప్రజలకు హామీలుఇచ్చి, వాటిని అమలు చేయకుండా ఏడాదికాలంపాటు చంద్రబాబు కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, అరాచకంగా పరిపాలన చేసింది. ఏడాది పాలన తర్వాతకూడా, చేసిన వాగ్దానాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి కనిపించడంలేదు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం, ప్రతిఏటా క్రమం తప్పకుండా అమలవుతుంటే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపథకాన్ని రద్దుచేసి గత విద్యాసంవత్సరంలో తల్లులకు డబ్బులు ఇవ్వకుండా ఎగనామం పెట్టారు. కూటమి ప్రభుత్వం తక్షణమే 'తల్లికి వందనం' పథకాన్ని ఎటువంటి కొర్రీలు లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి వర్తింపజేయాలి. పాతపట్నం నియోజకవర్గంలో చాలా మంది అర్హులై ఉండికూడా వారికి సాకులు చెప్పి ఎగనామం పెట్టారు. తక్షణమే అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలని లేనిపక్షంలో వైయస్సార్‌సీపీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# తిడ్డిమి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ .





**పాతపట్నం జూలై 12 ప్రజా జ్యోతి న్యూస్** సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే తొలగించేలా ముందుకు వెళు తున్నామని ఇది మంచి ప్రభుత్వం అనిపించేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఎంజీఆర్ హామీ ఇచ్చారు పాతపట్నం మండలం తిడ్డిమి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు, ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఒక సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు భ్రమరాదం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# మధ్యాహ్న భోజనం ఆయాలు,

వాచ్మెన్ల జీతాలు వెంటనే విడుదల చేయాలని
జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ చాంద్ భాష డిమాండ్
సెంట్రల్ కిచెన్ పేరుతో కార్మికులు తొలగిస్తే,
ప్రభుత్వం పతనం తప్పదు ఏఐటీయూసీ డిమాండ్.




**కలసపాడు ప్రజా జ్యోతి( జూలై 12)** కలసపాడు మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై నరసయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భోజన కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చాంద్ భాష, సిపిఐ మండల కార్యదర్శి సునీల్ లు మాట్లాడుతూ భోజన కార్మికులు గత 20 సంవత్సరాల నుండి 500 రూపాయల వేతనం నుండి 3000 రూపాయలు తీసుకున్న తరుణంలో కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా కార్మికులపై కక్షపూరితమైన చర్యలుగా కార్మికుల తొలగించాలని సిగ్గుచేటు అన్నారు, అలాగే ఇన్ని సంవత్సరాల నుండి కుటుంబాలు పోషించలేని స్థితి నుండి పనిచేసిన కార్మికులు ఈరోజు నిర్దాక్షణంగా మీరు చేసినన్ని రోజులు సాలు చాలు మా ప్రభుత్వం వచ్చింది మీరు సాలించుకోండి అని కొంతమంది రాజకీయ నాయకులు మాట్లాడిన మాటలు సరైన పద్ధతి కాదని వారన్నారు, స్కూలు ఆయాలుగా వాచ్మెన్ గా ఆరు నెలలుగా పెండింగ్ వేతనాలు ఉంటే ఈరోజు కుటుంబాలు జీవన పోరాటం చేయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు వాచ్మెన్లు 6000 డబ్బులు ఇచ్చి 24 గంటలు పనిచేయాలని పాలక ప్రభుత్వాలు చేయించడం సరైన పద్ధతి కాదని ఈ విధంగా కార్మికులను మనోభావాలపై దెబ్బతిని సావాలో బతకాలో అన్న రీతిలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ కిచెన్ పేరుతో కార్మికులందరినీ ఒకేసారి తొలగించి వారికి అనుకూలమైన వారిని నియమించాలనుకుని చూస్తున్నాడు ఎంతవరకు సబబు అన్నారు ఈ విధంగా జరిగితే రేపు పంచాయతీ నుండి ప్రతి ఎలక్షన్లలో ఈ కార్మికులే మీ పతనానికి నాంది పలుకుతారని వారన్నారు ఈ కార్యక్రమంలో భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య కళావతి వీరయ్య ,రమాదేవి ,విజయమ్మ ,బీబీ ఫాతిమా ,లక్ష్మీ, పద్మ ,వెంకటమ్మ ,సుబ్బయ్య ,ఆదిలక్ష్మి, జయమ్మ, అధిక సంఖ్యలో మండల నాయకులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి చంద్రబాబు

రాష్ట్ర మంత్రి నిమ్మల ద్వాక్రా సంఘాల ఏర్పాటు
చేసిన ఘనత చంద్రబాబుదే మహిళల ఆర్థిక
స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వం కృషి
మెప్మా ఆర్పి లకు ఉచిత ట్యాబ్ లను పంపిణీ చేసిన
మంత్రి నిమ్మల మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన
మహిళల ఆశీస్సులు నాకెప్పుడూ ఉండాలి పాలకొల్లు
పట్టణంలో జరుగుతున్న పనులు పై పురపాలక
సంఘం అధికారులతో సమీక్ష





**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, జూలై 12** : మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పురపాలక సంఘం కార్యాలయంలో మెప్మా ఆర్పిలకు ఉచితంగా ట్యాబ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మహిళలు స్వతంత్రంగా ఆర్థికంగా ఎదగాలని తొలిగా ద్వాక్రా సంఘాలను పెట్టిన ఘనత చంద్రబాబునకే దక్కుతుందని స్పష్టం చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ముందు చూపుతో ఏర్పాటు చేసిన ద్వాక్రా సంఘాలను ఇతర రాష్ట్రాలు, దేశాలు సైతం అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు.ద్వాక్రా రుణాలను గత వైసిపి ప్రభుత్వం లో 5లక్షలు ఇవ్వగా, నేడు10 నుంచి 20 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా బ్యాంకులు అందజేస్తున్నాయి.ఆర్పిల కు ఆనాడు నెలవారి జీతం మూడు వేలు ఇస్తే, నేడు చంద్రబాబు పది వేలు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.పెన్షన్ సొమ్ము పెంపు, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ, మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు .కూటమి ప్రభుత్వం మహిళల గౌరవం పెంచేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జల వనరుల శాఖ మంత్రిగా ఎక్కువ బాధ్యతలు ఉన్నప్పటికీ పాలకొల్లు నియోజకవర్గం వదిలిపెట్టకుండా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి విశ్రాంతి లేకుండా పని చేస్తున్నానని .... మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవి రావడానికి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి రామానాయుడు కోరారు. అనంతరం పట్టణంలోజరుగుతున్న పనులపై పురపాలక సంఘ అధికారులతో కలిసి సమీక్ష చేశారు. పాలకొల్లు పట్టణంలో టిడ్కో కాలనీ ప్రాంతంలో నరసాపురం ప్రధానకాలపై నిర్మితమవుతున్న వంతెన పనులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు పట్టణ అధ్యక్షులు జివి పుల్నారి శ్రీనివాస్ కూటమి నాయకులు సందీప్ జగ్రత్ రాంబాబు మల్లంపల్లి ఫకీర్ బాబు బోనం నరసయ్య తులా రామలింగేశ్వర శిడగం సూరి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా డివైఎఫ్ఐ 19వ జిల్లా మహాసభలు.







**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జులై 12** కర్నూల్ నగరంలో డివైఎఫ్ఐ 19వ జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి మహాసభలు ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర జెండావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ శర్మ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న మాట్లాడారు సమాజం మారాలంటే యువత శక్తి చాలా అవసరమని ఆ శక్తిని డివైఎఫ్ఐ సరైన రీతిలో నడిపిస్తుందన్నారు. ఇప్పుడున్న కాలంలో రాజకీయ నాయకులు యువతను సమస్యలు మీద ఆలోచించకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నరు. డివైఎఫ్ఐ నిరుద్యోగ సమస్య పైన, స్థానిక సంస్థల పైన సమాజంలో జరుగుతున్న వివక్షలకు వ్యతిరేకంగా యువతను ఐక్యం చేసి పోరాడేందుకు సిద్ధం చేస్తుందని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను ఆదుకోవడంలో విఫలం చెందారని అన్నారు. కేంద్రంలో పది లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా యువత భవిష్యత్తుతో బిజెపి ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు లక్షల ఉద్యోగాలు ఊడగొట్టిందని విమర్శించారు. సంవత్సర కాలం పూర్తయినప్పటికీ నిరుద్యోగ భృతి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా రాష్ట్రంలో అత్యంత వెనకబడిన జిల్లాగా వలసలతో నిత్యం కరువుతో ఉందని అన్నారు. కర్నూలు జిల్లాల్లో అత్యధిక మంది చదువుకున్న యువత చదువు లేని యువత వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వారి మెరుగైన భవిష్యత్తు కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేయడం చాలా అవసరమని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా మహాసభలలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం పరిశ్రమల స్థాపన కోసం తీర్మానాలు చేయబోతున్నామని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మహాసభలలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వీరేష్ మైనా హుస్సేన్ భాష దాసు సురేష్ శిరీష మరియు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల తనిఖీ చేపట్టాలి

**ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి**

**డిఇఓ గారికి రాయలసీమ విద్యార్థి సంఘాల జెఏసి నాయకుల వినతి**




**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) కర్నూలు జులై 12,** ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘాల జెఏసి నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పగడాల ఆనంద్ బాబు, ఎద్దుపెంట అంజి, బాలక్రిష్ణ వాల్మీకి, ఎం హరి క్రిష్ణ, కిరణ్ కుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ గారిని కోరారు. స్థానిక కర్నూలు నగరంలోని డిఈఓ కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిఈఓను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ -2009 నిబంధనలను అనుగుణంగా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో 25% ఉచిత విద్య అమలులో నిర్లక్ష్యం వహించిన మండల విద్యా శాఖ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల జెఏసి నేతలు కోరారు. కర్నూలు, కల్లూరు మండలాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, అనుమతులు లేని పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సినటు వంటి మండల విద్యాశాఖ అధికారులు అనుమతులు లేని పాఠశాల వివరాలు మా దృష్టికి రాలేదని చెబుతున్నారని, కల్లూరు మండల పరిధిలో 6 పాఠశాలలు, కర్నూలు మండల పరిధిలో 4 పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నరని, అలాగే మరి కొన్ని పాఠశాలలు కేవలం 1 నుండి 7 తరగతులు వరకు మాత్రమే అనుమతులు తీసుకొని 10వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నారని డిఇఓ గారికి ఫిర్యాదు చేశారు. ప్రవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా జీఓ నెంబర్: 1, 99 లను ఉల్లంఘిస్తూ ఒలంపియాడ్, టెక్నో, మేడి ఎయిమ్స్ పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలను అంగళ్లుగా మారుస్తూ నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్, బెల్ట్, టై, స్పోర్ట్స్ డ్రస్సులు, బూట్లు, వాటర్ బాటిల్ తో సహా విక్రయిస్తున్నారని, గాలి వెలుతురు లేనటువంటి ఇరుకు గదులలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, పాఠశాలల్లో కనీసం సురక్షితమైన త్రాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని, విద్యార్థులు ఆడుకోవడానికి సరైన క్రీడా మైదానం అందుబాటులో లేవని, వేల రూపాయలు ఫీజులు దండు కుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు టీచర్ల నియామకంలో పూర్తి స్థాయి నిర్లక్ష్యం చేస్తూ, అర్హత లేని వారి చేత విద్యా బోధన చేయిస్తున్నారని, చాలా ప్రైవేట్ స్కూల్స్ ఫైర్ అనుమతులు, రెన్యువల్స్ లేకుండానే నిర్వహిస్తున్నారని, విద్యార్థుల ట్రాన్స్పోర్ట్ కోసం పాత బస్సులు( కాలం చెల్లిన బస్సులు), ఫిట్ నెస్ లేని బస్సులు వినియోగించడం వల్ల ఉమ్మడి జిల్లాలో నిత్యం స్కూలు బస్సుల ప్రమాదాలు జరిగి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని డిఇఓ గారికి వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలల తనిఖీ చేపట్టాలని, నిబంధన విరుద్ధంగా ఉన్నటువంటి పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు.

# చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీమోసాలే గ్యారెంటీ

**ఎన్నికల హామీల అమలు లో కూటమి ప్రభుత్వం విఫలం ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో**
**ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలనుఎండగడదాం ప్రభుత్వ మెడలు వంచుదాంఎన్నికల హామీలను అమలు చేయిద్దాం**
**ఘనంగా జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఉత్సాహంగా**
**భారీగా పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు,అభిమానులు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో**
**కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి..మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల**
**సుబ్రమణ్యం మండల,గ్రామ నాయకులతో కలసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జులై 12** చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ**

అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పద్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు.గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి గాలివీడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు కోడ్ స్కాన్ విధానాన్నిఉపయోగించాలని, ఈ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

**జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలు, నాయకుల కు పెద్దపీట**

జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలకు, నాయకులకు పెద్దపీట వేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని,వారి కష్ట నష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు. మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి,జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నాయకులుమూ కార్యకర్తలకు తోడుగా వుంటామన్నారు.

**రాబోయే ఎన్నికలలో ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలి...**

రాబోయే ఏ ఎన్నికలలో నైనా ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలన్నారు. పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు.

**చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు మోసపు పాలన: మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి**

చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు మోసపు పాలన అని మాజీ ఎంఎల్ఏ, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు.తల్లికి వందనం కూడా



వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే ,నిరసనలతోనే చంద్రబాబు అమలు చేశారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదంటూనే యోగా కార్యక్రమానికి రూ 300 కోట్లు, రూ 250 కోట్లతో హెలికాప్టర్ కొన్నారని ఆయన దుయ్యబట్టారు. మంత్రి నారాలోకేశ్ అవినీతి పెరిగిపోతోందని, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి: జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం

**రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం**

డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేస్తున్నారన్నారు. మాతంఢ్రి సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో రాయచోటి మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలో చంద్రబాబు సమక్షంలోనే వైఎస్ఆర్ కుటుంబంతో తమకు సన్నిహిత సంబంధం ఉంది..వాళ్ళను ఎప్పుడూ విమర్శించనని చెప్పారని ఆయన గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు సంపద సృష్టిస్తారని చెప్పారని,అది ప్రజల కోసం కాదువారి కుటుంబ సభ్యుల కోసం సంపద సృష్టించుకుంటున్నారన్నారు.కూటమి నేతలు ప్రజల నుంచిసొమ్మును దోచుకుంటుండడం వల్లే ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.

**హెూరెత్తిన జై జగన్ నినాదాలు..**

సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంతవరకూ జై జగన్ నినాదాలతో సభ హెూరెత్తింది

**ఘనంగా నిర్వహించిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం**

గాలివీడు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు

# న్యాయ వ్యవస్థలో మీరు పోషిస్తున్న పాత్ర అత్యంత కీలకమైనది

జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి

**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జులై 12** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో, రాష్ట్ర డిజిపి హరిష్ కుమార్ గుప్తా మరియూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, శనివారం జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి, కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లు, జిల్లా లీగల్ లైజన్ యూనిట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా పోలీసులకు సంబంధించి, అన్ని చట్టపరమైన చర్యలపై నిరంతర కృషి, సమన్వయం, మరియు పర్యవేక్షణ కోసం చట్టపరమైన అనుసంధాన విభాగ రాష్ట్ర డిజిపి గఆదేశాల మేరకు సృష్టించబడింది. ఇందులో విచారణ లోని కేసులు (పిటి కేసులు) బెయిల్ దరఖాస్తులు, అప్పీళ్లు, కోర్టు ప్రక్రియలు, మరియు ప్రాసిక్యూషన్ కు సంబంధాలు ఉన్నాయి. ఈ విభాగం జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లా స్థాయిలో చట్టపరమైన కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా జిల్లాలో కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసులతో అదనపు ఎస్పీ, (పరిపాలన) వెంకటాద్రి మాట్లాడుతూ... ఈరోజు మిమ్మల్ని కలుసుకోవడం, మీతో మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది. జిల్లాలో జరిగే అన్ని కోర్టుల లోని కేసులు, వాటి వివరాలు సాయంత్రం లోపల జిల్లా పోలీసు కార్యాలయానికి చేరాలని, రోజులో సమన్లు, వారెంట్లు, ఎన్ని తీసుకున్నారని, వాటి పురోగతిపై వివరాలు అడిగారు, జడ్జిమెంట్ కాపీ వచ్చినప్పుడు వాటి అప్పీల్ కు వెళ్ళుటకు కారణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిని అరెస్టు చేసినప్పుడు బెయిల్ రిమాండ్ వివరాల గురించి సంబంధిత అధికారులకు జిల్లా పోలీసు కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. న్యాయ వ్యవస్థలో మీరు పోషిస్తున్న పాత్ర అత్యంత కీలకమైనది. కోర్టు కార్యకలాపాలు సజావుగా సాగడానికి, కోర్టుల గౌరవాన్ని నిలబెట్టడానికి మీ కృషి ప్రశంసనీయం. మీరు ప్రతిరోజూ కోర్టులకు హాజరయ్యే ప్రజలతో, న్యాయవాదులతో, న్యాయమూర్తులతో నేరుగా వ్యవహరిస్తారు. ఈ క్రమంలో, మీరు ప్రదర్శించే నిబద్ధత, నిజాయితీ, మరియు వృత్తి నైపుణ్యం చాలా ముఖ్యమైనవి. కేసుల విచారణకు అవసరమైన పత్రాలను సమర్పించడం నుండి, సాక్షులను కోర్టుకు హాజరుపరచడం వరకు, మీరు చేసే ప్రతి పనిలో ఖచ్చితత్వం మరియు సమయపాలన పాటించాలి. ప్రజలతో మర్యాదగా, సహనంతో వ్యవహరించండి. కోర్టుకు వచ్చే సామాన్య ప్రజలకు న్యాయ ప్రక్రియపై అవగాహన తక్కువగా ఉండవచ్చు. వారికి మీరు అందించే సహకారం, మీ స్నేహపూర్వక వైఖరి న్యాయ వ్యవస్థపై వారి నమ్మకాన్ని పెంచుతుంది. కోర్టు విధుల్లో సమయపాలన మరియు క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. కేసుల విచారణకు ఇది చాలా అవసరమని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో, కోర్టు వెలుపల కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కోర్టు అధికారులతో, న్యాయవాదులతో సమర్థవంతమైన సమన్వయం చేసుకోవడం ద్వారా కేసుల పురోగతికి సహాయపడాలని కోరారు. కోర్టుకు వచ్చే సాక్షులకు భద్రత కల్పించడం, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం తమ విధి అని గుర్తు చేశారు. సాక్షులు ఎలాంటి ఇబ్బందులు



లేకుండా వాంగ్మూలం ఇచ్చే వాతావరణం కల్పించాలని సూచించారు. కేసులకు సంబంధించిన రికార్డులను పటిష్టంగా నిర్వహించడం చాలా కీలకమని, దీనివల్ల విచారణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. కోర్టు కానిస్టేబుళ్లు తమ వృత్తిని గౌరవంగా భావించాలని, న్యాయవ్యవస్థకు తమ సేవలు ఎంతో విలువైనవి అని గుర్తుంచుకోవాలని చెప్పారు. క్రమశిక్షణ మరియు సమర్థత మీ పనిలో ప్రధాన భాగాలు కావాలి. ఏదైనా సమాచారం అవసరమైనప్పుడు తక్షణమే పై అధికారులకు తెలియజేయండి. మీ విధులలో ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఎస్పీ గారికి, లేదా నా దృష్టికి తీసుకురండి. మీరు జిల్లా పోలీసు వ్యవస్థలో ఒక అంతర్భాగం. మీ పనితీరు జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో పరోక్షంగా దోహదపడుతుంది. మీ ఆరోగ్యం పట్ల, శ్రేయస్సు పట్ల కూడా శ్రద్ధ వహించండి. మీ అందరి సహకారంతో, జిల్లాలో న్యాయ పాలనను మరింత బలోపేతం చేయగలమని ఆశిస్తున్నానని, ఈ సమావేశం కోర్టు విధుల్లో పారదర్శకతను, సమర్థతను పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కొత్తూరు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు

సిరిపురం తేజేశ్వరరావు..

**కొత్తూరు జూలై 12, ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలంలో శనివారం నాడు పలు కుటుంబాలను శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు పరామర్శించారు. ఇందులో భాగంగా మెట్టూరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి, ఉప సర్పంచ్ మొజ్జాడ చక్రపాణి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిదంగా ఆకులతంపర గ్రామంలో విఆర్ఓ పసల రామారావు మరణవార్త విని ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆయనతో పాటు కొత్తూరు



మండల బిజెపి అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ,కాపల దమయంతి, చల్లా ఈశ్వర్, గోపాలకృష్ణ, కుమార స్వామితో



పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

# సీతారాంపల్లి గ్రామంలో నరేంద్రమోడీ 11సంవత్సరాల సుపరిపాలన

**పేదల సంక్షేమం, గడప గడపకి కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు..**



**పాతపట్నం జూలై 12 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం, పాతపట్నం మండలం, సీతారాంపల్లి గ్రామంలో నరేంద్రమోడీ 11 సంవత్సరాల సుపరిపాలన, పేదల సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ప్రభుత్వం 11సంవత్సరాల పరిపాలన పూర్తి అయిన సందర్బంగా,ఈ రాష్ట్రానికి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ రాష్ట్రానికి ఇవ్వని ప్రాధాన్యత ఈ రాష్ట్రానికి సంక్షేమం, అభివృద్ధి పరంగా లక్షల కోట్లు కేటాయించింది అన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో పాతపట్నం బీజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు, మండల ప్రధానకార్యదర్శి బడియాల బాబురావు, దారపు గోవిందా, పైల భాస్కరరావు , రిటైర్డ్ ఎంఈఓ శ్రీధర్, దుర్గాప్రసాద్, సీతారాం పల్లి సర్పంచులు ధర్మాన కుమార్ రెడ్డి, ధర్మాన అప్పలరెడ్డి, ఉప్పాడ దాసురెడ్డి, గ్రామస్తులు పాల్గున్నారు.

# నేడు జి ఎర్రగుడి గ్రామానికి ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ రాకా....



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం జి ఎర్రగుడి గ్రామంలో నేడు సాయంత్రం నాలుగు గంటలకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నందునా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ పాల్గొనడం జరుగుతున్నందున తుగ్గలి మండల పరిధిలోని ఉన్నటువంటి టీడీపీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పార్టీ బాధ్యులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని,అదే విధంగా రాంపల్లి గ్రామంలో జరగవలసిన సుపరిపాలన కార్యక్రమాన్ని 20వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తుగ్గలి మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు తెలిపారు.

# బింగిదొడ్డి గ్రామంలో బీసీ కాలనీలో త్రాగునీటి సమస్య

**పట్టించుకోని అధికారులు**



**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జులై 12** వెల్దుర్తి మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో నాలుగు నెలల నుంచి త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నది ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. నీటి కోసం ఎదురుచూడాల్సి వస్తుందని చిన్న ధారగా త్రాగునీరు వస్తుంది అరగంటకూడ రావడంలేదని నీటి కోసం చాలా ఇబ్బందులు అవస్థలు పడుతున్నాము అధికారులు పట్టించుకోవడం లేదు నీటి సమస్య పరిష్కరించాలని త్రాగునీటి కోసం ఎక్కడెక్కడో పోయి చెప్పుకుంటున్నాము ఇలా నెలల తరబడి సమస్యగానే ఉన్నది ఇప్పటికైనా త్రాగునీటి ఇప్పటికైనా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# గ్రామ కంఠం భూమి ఆక్రమణ పట్టించుకోని అధికారులు



**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జులై 12** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామంలో చీనేవాండ్లపల్లి లో సర్వే నెంబర్ 831 గ్రామ కంఠం లోని స్థలాన్ని కొందరు ఆక్రమించి పనులు చేస్తున్నారని ఆ ఊరి ప్రజలు ఆరోపిస్తున్నారు.పలుమార్లు ఈ విషయం పై సుండుపల్లి ఎమ్మార్వో గారికి దృష్టికి తీసుకెళ్లడంతో ఆ విషయంపై వీఆర్వో గారికి రిఫర్ చేయగా ఆ స్థలం విషయం పై ఎటువంటి పనులు జరగకూడదని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ శనివారం అధికారుల షరతులు పాటించకుండా బేఖాతరుచేస్తూ ఆ స్థలంలో తిరిగి పనులు మొదలుపెట్టడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎవరైనా కబ్జాదారులని ప్రశ్నిస్తే మాకు ఇచ్చిన పట్టా ( దొంగ పట్టా ) చూడండి అని చెప్పడం గమనార్హం.కబ్జాదారులు 2006 ఇదివరకే ఇందిరమ్మ గృహాలు పొంది, మరలా 2012 లో అనుబంద పట్టా ( ఫోర్జరీ పట్టా ) పొందినట్లు సమాచారం.ఈ విషయంపై ఎటువంటి చర్యలు అధికారులు తీసుకోకపోవడంతో సోమవారం ఈ విషయంపై స్పందనలో కలెక్టర్ ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరల ఓటు అడిగే దమ్ముందా?

కూటమి ప్రభుత్వానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రశ్న.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్. కొట్టి రామం జూలై 12.** కూటమి ప్రభుత్వము రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలలోకి వెళ్లి మరల ఓటు అడిగే దమ్ముందా అని జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు ప్రశ్నించారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు శనివారం జరిగిన పాలకొల్లు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేసిన పనులు చెప్పి నేను మంచి చేశాను అనుకుంటేనే నాకు ఓటు వేయండి అని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్ అని ఆయన పేర్కొన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామాలలోకి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలపర్చక పోవటం వల్ల అర్హులైనవారు ఒక్కొక్కరు ఎంత పోగొట్టుకున్నారో వివరించాలన్నారు. వైయస్సార్సీపీని ఈ నాలుగు సంవత్సరాలలో గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల మీద పోరాటం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఏ పార్టీ అయినా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు ఆత్మవలోకనం చేసుకుంటుందని వైసీపీ ఓటమికి కారణాలను గమనించిందని అన్నారు తమ పార్టీకి వాలంటీర్ల వ్యవస్థ వలన లాభం చేకూరకపోగా నష్టం వాటిల్లిందన్నారు. పార్టీ నాయకత్వం కార్యకర్తలను పట్టించుకోవడంలో కొంత విఫలమైందని ఆ పొరపాట్లు ఇప్పుడు సరి చేసుకోవడం జరుగుతున్నదని అన్నారు. కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని పార్టీని బలోపేతం చేసుకుంటూ ఒక కుటుంబం లా ముందుకు సాగుదామని ఆయన అన్నారు. గతంలో జగన్ ఇచ్చిన హామీలను ఆరు నెలలలో అమలు చేశారని సంవత్సరం కాలమైన చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలకు వివరించాలన్నారు కూటమి ప్రభుత్వము కార్యకర్తల పైన నాయకుల పైన పార్టీ అధినేత జగన్ పైన అందరి మీద కేసులు పెడుతున్నారన్నారు. వైసీపీకి కేసులు కొత్త కాదని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను సంతకాలు చేసి మరీ ఇచ్చారని అవి అమలు చేయకుండా ఇది మంచి ప్రభుత్వం అని సుపరిపాలనలో తొలి అడుగని వారికి వారే ప్రకటించేసుకుంటున్నారన్నారు. మంచి ప్రభుత్వము అని మంచి పాలన అని చెప్పవలసింది ప్రజలని నాయకులు వారికి వారే చెప్పుకోకూడదని అన్నారు. నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి గూడూరి ఉమా బాల మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి చేస్తున్న పొరపాట్ల వలన గత గత ఎన్నికలలో అవకాశం జారబెట్టుకున్నదని అన్నారు పాలకొల్లులో వైసీపీ నాయకులపై కేసులు పెట్టడం యలమంచిలి మండలంలో ఎంపీపీ ఎన్నికలు అడ్డుకోవాలని చూడటం వంటి వాటి వలన పాలకొల్లు నియోజకవర్గంలో వైసీపీకి మరింత ఖ్యాతి పెరిగి పార్టీ మరింత బలపడిందన్నారు సమైక్యంగా సమిష్టితో కృషి చేస్తే వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయం ఖాయమని పేర్కొన్నారు.వైసిపి నాయకులు ఎడ్ల తాతాజీ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నాపై వరుసగా



అక్రమ కేసులు పెట్టించారని నన్ను ఎన్నో విధాలు ఇబ్బందులు గురి చేశారని అన్నారు. మేము పాలకొల్లులో 60 ఎకరాలు సంపాదించి సేకరించి మెడికల్ కాలేజీ మంజూరు చేయిస్తే మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు మొదలుపెట్టలేదన్నారు. 100 పడకల ఆసుపత్రి కడితే ఓపెన్ చేయడం లేదని అన్నారు.. పాలకొల్లు నియోజవర్గంలో డ్రైన్ లు పుంత రోడ్స్ అభివృద్ధి చేసినంత మాత్రాన అభివృద్ధి కాదని మెడికల్ కాలేజీ పెడితే వేలాదిమందికి ఉపాధి దొరుకుతుందని ఆయన అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నియోజకవర్గ ఇన్చార్జి గుడాల గోపాలరావు (గోపి) మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గస్థాయి మండల స్థాయి నుండి గ్రామస్థాయి వరకు నిర్వహిస్తున్నామన్నారు వైస్సార్సీపీ నాయకులు చెల్లెం ఆనంద ప్రకాష్,గుణ్ణం నాగబాబు కర్రా జయ సరిత మద్దాల చంద్రకళ సాలా నరసయ్య ఖండవెల్లి వాసు గుంటూరి పెద్దిరాజు సబ్బితి సుమంగళి వినుకొండ ధనలక్ష్మి పాలకొల్లు పట్టణ, మండల, య లమంచిలి పోడూరు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల విద్యుత్ భారాలు ,ట్రూ ఆఫ్ చార్జీలు వ్యతిరేకించండి

సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పిలుపు

**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 12** ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని,స్మార్ట్ మీటర్ల,ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు సీ.రవికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మీద ప్రభుత్వం 24-25 సంవత్సర నకు మోపుతున్న విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం 842 కోట్ల రూపాయలను ఉపసంహరించుకోవాలని,వచ్చిన సంవత్సర లోపల రూ.15,485 కోట్ల అదనపు భారం మోపిందని,ప్రజల నుండి వసూలు చేసిన రూ.2,873 కోట్ల రూపాయల్ని తిరిగి ప్రజలకి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.యూనిట్ కి నలభై పైసలు వసూలు చేస్తున్న విధానాన్ని ఆగస్టు నుండి నిలిపివేయాలని,విద్యుత్ చార్జీలు పెంచభోమని తగ్గిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు.విద్యుత్ 2022 సవరణ చట్టంలో భాగంగానే విద్యుత్ రంగం ప్రైవేటీకరించి,కార్పొరేట్ల జేబుల నిపండానికి కృషి చేస్తున్నదని విమర్శించారు.ప్రతిపక్షంలో ఉన్నపుడు స్మార్ట్ మీటర్ల పగల్గొట్టండని పిలుపునిచ్చిన లోకేష్ వేగంగా స్మార్ట్ మీటర్ల అమలు చేయడం ప్రజానీనికి చేస్తున్న అతి పెద్ద ద్రోహంగా ప్రయాణించాలన్నారు.రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ప్రజలకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు, పార్టీ లు పోరాటాలు చేయాలన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే రెండు వారాల్లో జిల్లాలో 15 మండలాలు 22 వార్డులు, 8 గ్రామాల్లో విద్యుత్ చార్జీలు పెంపు వ్యతిరేక కార్యక్రమాలను సచివాలయాల నుండి కలెక్టరేట్ వరకు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రచార,ఆందోళన



కార్యక్రమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ.రామాంజులు డి.వెంకట్రామయ్య, శాఖా కార్యదర్శులు మాధవయ్య, వెంకటచలపతి ,భాగ్యలక్ష్మి, లక్ష్మిదేవి ,భాగ్యమ్మ సభ్యులు ఈశ్వరయ్య, శివరాంప్రసాద్ ,శ్రీరాములు ,గౌరి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ చెర నుంచి ప్రజలకు విముక్తి

కూటమి ప్రభుత్వ పాలనతో అందరిలో సంతోషం
సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ ..

**సారవకోట, జూలై 12 ప్రజా జ్యోతి న్యూస్ ...** వైసీపీ చెర నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. సారవకోట మండలం క్లస్టర్ 6 పరిధిలో అక్కివలస, బుడితి తదితర గ్రామాల్లో శనివారం 'సుపరిపాల నలో తొలి అడుగు' కార్యక్రమంలో స్వయంగా పాల్గొని మాట్లాడారు. ప్రజలెవరూ వైసీపీ మాయమాటలను నమ్మవద్దని కోరారు. ప్రతి పనినీ రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు రాజకీయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. వైసీపీ నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండండి.. వారి మోసాలకు మీరే బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన ప్రతి హామీని దశ



లవారీగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. భవిష్యత్లో కూటమి పాలనతో ప్రజలకు మరింత మంచి జరుగుతుందాన్నారు.ఈ సందర్భంగా ప్రజలు వారికి హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కో యూనిట్ ఇంచార్జి సారవకోట రామారావు, బూత్ ఇంచార్జి థాంగుడు వెంకటరమణ, గుమ్మపాడు పంచాయతీ టీడీపీ అధ్యక్షులు హనుమంతు వెంకటరమణ మూర్తి, బలగ భాస్కర్, బోర ధనుంజయా నాయుడు, ముద్దాడ లక్ష్మణరావు,తదితర



నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్

**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 12** బహుజన యువసేన కార్యాలయం నందు శనివారం నిర్వహించిన సమావేశంలో బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ.. ఈనెల 2 తేదీ ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరవింద దేవికి బహుజన యువసేన బీవైస్ ఆధ్వర్యంలో మదనపల్లెలో ఆర్ అండ్ బి స్థలాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందని వాటిపై ఈ ఈ సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్, సబ్ కలెక్టర్ కి, సంబంధిత అధికారులకు ఆర్ అండ్ బి అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయగా, ఈరోజు ఉదయం స్థానిక ఎమ్మార్వో తిరుపతి, మదనపల్లి రహదారి ఇరువైపులు ఆర్ అండ్ బి స్థలాల్లో ఉన్న అక్రమ కట్టడాలను నిర్మించిన వారే తొలగించాలని, ఒక వారము గడువులోపు వారే తొలగిస్తారని ఎమ్మార్వో చెప్పడం చాలా సంతోషకరమని, అయితే ఆ మాటలు కేవలం ఈరోజుటికే సరిపెట్టుకోకుండా చెప్పిన గడువులోపు తొలగించకపోతే ఎలాంటి అవినీతికి ప్రలోభాలకు లోన్ అవ్వకుండా ఆర్ అండ్ బి, మునిసిపాలిటీ,పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ కట్టడాలను తొలగించాలని పునీత్ కోరారు, ఏదో ఫిర్యాదు వచ్చింది కదా అని వచ్చాం చెప్పాం వెళ్లిపోయాం అనే పద్ధతిలో



వ్యవహరించకుండా, బాధ్యతగా వ్యవహరించి వారము రోజులు గడువులో అక్రమ దారులు చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే, వాటిని తొలగించి ఆర్ అండ్ బి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోలేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పునీత్ తెలిపారు.

## మాజీ మంత్రి ధర్మాన ప్రసాద రావు సంచలన వ్యాఖ్యలు..



**శ్రీకాకుళం జూలై 12 ప్రజా జ్యోతి న్యూస్..** వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు మేనిఫెస్టో అమలు చేయదని అందరికీ తెలుసని సెటైర్లు వేశారు. ఆ విషయం కార్యకర్తలు ప్రజలకు చెప్పాలని, మనం ప్రతిపక్షంలో ఉన్నాం,రూలింగ్లో ఉన్నవారి మోసాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పవన్ ఇన్ సెక్యూరిటీతో ఉన్నారు.. ఆయన అమాయకుడు, చంద్రబాబును పొగడటానికే పరిమితమయ్యారని చెప్పుకొచ్చారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం



**ప్రజా జ్యోతి హొలగుంద** హొలగుంద మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఏపీఎస్ఆర్టీసీ రాయలసీమ రీజినల్ బోర్డు చైర్మన్ శ్రీ పూల నాగరాజు గారు మరియు కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి నాగరాజు గారు మరియు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ పూల నాగరాజు గారు మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్తతో ప్రత్యేకంగా మాట్లాడటం జరిగినది. మండల పరిధిలోని రోడ్లు, రవాణా సౌకర్యాలు, హాస్పిటల్ మరియు పాఠశాల విద్య వంటి అంశాల గురించి వారితో క్షుణ్ణంగా చర్చించడం జరిగినది. తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరచాలని, పార్టీలో పనిచేసే ప్రతి ఒక కార్యకర్త కు న్యాయం జరుగుతుందని పార్టీ విజయానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## న్యూఢిల్లీలో వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ జాతీయ అవార్డుల వేడుకకు హాజరు కానున్న బాపట్ల కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల జూలై 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ స్థాయిలో జరుగుతున్న వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ (ఓ డి ఓ పి) అవార్డుల కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరుకానున్నారు. జూలై 14న న్యూఢిల్లీలో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఎన్నుకున్న జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ఉత్పత్తిదారులు హాజరుకానున్నారు.(ఓ డి ఓ పి) పథకం ద్వారా ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా గుర్తించిన ఉత్పత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. బాపట్ల జిల్లా తరపున ఎంపికైన ఉత్పత్తికి కేంద్ర స్థాయిలో గౌరవప్రదమైన గుర్తింపు లభించనున్నదే కాక, మార్కెటింగ్ అవకాశాలు పెరగనున్నాయని అధికారులు తెలిపారు.ఈ అవార్డుతో బాపట్ల జిల్లా ఒక కొత్త మెరుగైన దశలోకి అడుగుపెడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో మరిన్ని గ్రామీణ ఉత్పత్తుల అభివృద్ధికి ఇది ప్రోత్సాహకరంగా మారనుంది.ద

## ఇసుక లారీలతో ఆ ప్రాంతం వాసులకు నరకయాతన

ఇసుక లారీలతో భయపడుతున్న చిన్నారులు వృద్ధులు



**బూర్జ జూలై 12( ప్రజా జ్యోతి)** ప్రభుత్వాలు మారిన పరిస్థితి మారడం లేదంటున్నారు చీడి వలస గ్రామ ప్రజలు. వివరాల్లోకి వెళితే మండలంలోని చీడివలస గ్రామపక్కా రహదారిపై కొల్లివలస గ్రామం నుండి నారాయణపురం వంతెన నుండి వచ్చిన వాహనాలు మామిడి వలస పంచాయతీ గ్రామాల నుండి వచ్చిన ఇసుక లారీలను చీడివలస గ్రామ ప్రజలు నిలుపుదల చేశారు. ఇసుక లారీలతో మేమంతా నరకయాతన అనుభవిస్తున్నామని, రోడ్లు గుంతలు ఏర్పడుతున్నాయని, రోడ్లపై లారీల హై స్పీడ్ వెళ్లడం వలన చిన్నారులు, వృద్ధులు, రోడ్లపైకి రావాలంటే భయపడుతున్నామని , రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక లారీలు తిరగటం వలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే భయం వేస్తుందని ప్రజలు వాపోతున్నారు. రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో స్థానిక పోలీసులు వచ్చి నచ్చజెప్పి పంపించారు.

## గుమ్మ కోటగ్రామంలోఇంటింటి ప్రచారం



**అనంతగిరి మండలం. జులై 12. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** గుమ్మకోట పంచాయతీ కేంద్రమైన గుమ్మకోట గ్రామంలో శనివారం నాడు అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మజ్జి భీమరాజు.క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్ తదితరులు కలిసి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటా తిరుగుతూ అభివృద్ధి పథకాలు యొక్క వివరాలను అడిగి తెలుసుకొనిప్రస్తుతం అందించిన పథకాలు ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలని ప్రజలకుసూచించారు. ఆగస్ట్ నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తుందని మునుముందుకు అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయని నాయకులు తెలియజేశారు.

# ఆటో కార్మికుడు హొసూరు వై. రాముడు, కుటుంబాన్ని పరామర్శించిన సి.ఐ.టి.యు. నాయకులు

**సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఎరుకల రాముడు, అకస్మాత్తుగా మరణించడంతో ఆయన కుటుంబాన్ని శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చక్రాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్, సిఐటియు నాయకులు ఎం రవిచంద్ర, ఆధ్వర్యంలో పత్తికొండ సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడు మరణించడం వారి కుటుంబానికి తీరని లోటని దాన్ని ఎవరు పూడ్చలేని లోటుగానే వారి కుటుంబానికి మిగులుతుందని కానీ సిఐటియు ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలబడతామని వారి పిల్లల చదువుల కోసం సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందని రాముడు కుటుంబం సిఐటియు యూనియన్ లో ఒక భాగమని ఎప్పుడు వారిని సిఐటియు కుటుంబంగానే గుర్తుంచుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మరణించిన వై రాముడు సతీమణి వై మంగమ్మకు సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులు పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఏ కార్యాలయంలో ఎఫ్ సి ఫిట్నెస్ కొనసాగించాలి









ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్

**ప్రజా జ్యోతి పత్తికొండ** జిల్లాలో ఉన్న ఆర్టిఏ కార్యాలయాల్లోనే ఎఫ్ సి ఫిట్నెస్ లైసెన్స్ ప్రాసెసింగ్ కొనసాగించాలని శనివారం పత్తికొండ ఆటో వర్కర్స్ యూనియన్ మండల మహాసభ లో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ఉద్ఘటించారు. శనివారం పత్తికొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ దగ్గరలో ఉన్న సిఐటియు కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి డి. గోపాల్, ఎం. రవిచంద్ర, పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా రంగం కార్మికులకు ఆటో లారీ సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఆర్టిఏ కార్యాలయంలోనే జరగాలని వారు డిమాండ్ చేశారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ అయినందున ఆర్టిఏ కార్యాలయాన్ని పత్తికొండలోనే ఏర్పాటు చేసి వాహనాల యజమానులకు డ్రైవర్లకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని పత్తికొండ డివిజనై దాదాపుగా మూడు నుండి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా సంబంధిత కార్యాలయాలు మాత్రం పత్తికొండలో ఎందుకు నిర్మించుకోలేకపోతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహ(జయసింహ) చుక్కప్ప, ఆనంద్, సిఐటియు ఆదోని రోడ్డు ఆటో వర్కర్స్ హెచ్. వెంకటేష్, శివ నాయక్, కే వెంకటరమణ, బి ఆచారి, తదితరులు పాల్గొన్నారు. (ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక) అధ్యక్షులుగా మోహన్, కార్యదర్శిగా శేఖర్, ఉపాధ్యక్షులుగా ఎన్టీఆర్, సహాయ కార్యదర్శిగా వలి, కోశాధికారిగా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా, కాశీ, జాకీర్, గోపాల్, చిన్న గూటం, నాయక్, తిక్క అంజి, లను ఎన్నుకున్నారు.

# పేదరిక నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

**మాలమహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్.**



**పోదూరు/ ఆచంట, జులై 12,ప్రజాజ్యోతిన్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** దేశంలో పేదరిక నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజవర్గం వేమవరం, పెనుమంచిలి గ్రామంలో కొంత మంది పెదలకు తన తండ్రి నన్నేటి ఆనందం ఐదవ వర్ధంతి సందర్భంగా శనివారం బిర్యానీ పొట్లాలు పుష్పరాజ్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదల పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి స్వయంగా వారికే చేరేటట్లు ప్రయత్నాలు చేస్తే దేశంలో గాని రాష్ట్రంలో గాని పేదలను నిర్మూలించ వచ్చునన్నారు.దేశంలో ఆస్తులను సమానంగా పంచాలని అప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు.ముఖ్యంగా విద్య ,గూడు, వైద్యం, వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి నిర్వహణ కోసం వెచ్చించే నిధులు స్వయంగా పేదలకే చెందేటట్లు చర్యలు చేపట్టాలన్నారు.పెద్ద మొత్తంలో నిధులు ప్రకటిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, స్వతంత్రం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా పేదవారు, పేదవారిగానే మిగిలిపో యారని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి కోసం కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేసి పేదలు లేని దేశంగా తీర్చిదిద్దాలనికోరారు.ఈకార్యక్రమంలో జోసెఫ్, సోనీ శ్వాస్ అమల, చిల్లి రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో పరవళ్లు తొక్కుతున్న అభివృద్ధి, సంక్షేమం

.పితాని వెంకట్ సురేష్

**పోదూరు/ పెనుమంట్ర, జులై 12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్ సురేష్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్తేరు ,నెగ్గపూడి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వెంకట్ సురేష్ శనివారం పర్యటించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతను ఆదుకోవాలని ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎన్టీఆర్ కాలనీలకు రహదారులు నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రతి ఇంటికి కులాయి ని అందించేందుకు జల మిషన్ ద్వారా పైప్ లైన్ లో నిర్మాణం జరుగుతుంద న్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆచంట నియోజకవర్గం పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెలగల బులి రామిరెడ్డి, తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుత రామారెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# 15 న ప్రభుత్వ పెన్షనర్ల నిరసన ఉద్యమం

**పిలుపునిచ్చిన జిల్లా పెన్షనర్ల సంఘం**

**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో పాటు ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రోణంకి రామచంద్రరావు,అంకం ధర్మారావు శనివారం పత్రికా ప్రకటన లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ పే కమిషన్ ను వెంటనే నియమించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పి.ఎఫ్.ఆర్.డి.ఎ చట్టాన్ని రద్దు చేయాలని, కమ్యునికేషన్ రికవరీ కాలాన్ని 11 సంవత్సరాలుగా అమలు చేయాలని, మిగిలిపోయిన డి.ఆర్/డి.ఎ ఇనిస్టాల్మెంట్లను కేంద్ర ప్రభుత్వం తరహాలో 55శాతం విడుదల చేయాలని,డి.ఆర్ బకాయిలను విడుదల చేయాలని రామచంద్రరావు, ధర్మారావు కోరారు.తాము చేపడుతున్న నిరసన ఉద్యమంలో అధిక సంఖ్యలో పాల్గొని సమస్యల పత్రాన్ని సమర్పించేందుకు ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

## శుభం పారమాణిక్ కు పి.హెచ్.డి బహుకరణ..



**జూలై 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కావ్య ప్రకాశస్య పంచమ ఉల్లాసపర్యంతస్య మహేషచంద్ర న్యాయరత్న జీవానందవిద్యాసాగర విరచితయో: టీకయో: తులనాత్మకం సమీక్షణం అనే అంశం పైన సాహిత్య శాస్త్రంలో శుభం పారమాణిక్ అనే రీసెర్చ్ విద్యార్థి సాహిత్య విభాగం సహాయక ఆచార్యురాలు డా.కె.లీనాచంద్ర ఆధ్వర్యంలో పీహెచ్డీ చేసి అవార్డు పొందడం జరిగినది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయం పరీక్షా నియంత్రకులు డా.కె.సాంబశివ మూర్తి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. అవార్డు పొందిన విద్యార్థికి రీసెర్చ్ గైడ్ డా.కె.లీనాచంద్ర, సాహిత్య విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## శుభం ముకోపాధ్యాయ్ కు పీ.హెచ్.డి బహుకరణ



**జూలై 12, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కల్యలక్ష్మీనృసింహ విరచితస్య జనకానంద నాటకస్య దశరూపక దృష్ట్యా సమీక్షణం అనే అంశం పైన సాహిత్య శాస్త్రంలో శుభం ముకోపాధ్యాయ్ అనే రీసెర్చ్ విద్యార్థి సాహిత్య విభాగం ఆచార్యులు ప్రొ. జి శంకర నారాయణ ఆధ్వర్యంలో పీహెచ్డీ చేసి అవార్డు పొందడం జరిగినది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయం పరీక్షా నియంత్రకులు డా.కె.సాంబశివ మూర్తి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. అవార్డు పొందిన విద్యార్థికి రీసెర్చ్ గైడ్ ప్రొ.జి.శంకర నారాయణ, సాహిత్య విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## మంత్రి కొల్లు రవీంద్ర కు ఘనంగా స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు..



**జూలై 12, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర గనుల, భూగర్భ వనరుల , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, తిరుచానూరు 7వ వార్డు మెంబర్ మునిరత్నం రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి రవీంద్రకు ప్రత్యేక సన్మానం చేశారు. ఈ సందర్భంగా మునిరత్నం రెడ్డి, మంత్రినీ శాలువాతో సత్కరించి శ్రీ పద్మావతి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మునిరత్నం రెడ్డికి మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ , బాలసుబ్రమణ్యం (బాల) తిరుపతి ఎంఆర్ పల్లి, ఓబుల్ రెడ్డి కాంట్రాక్టర్ పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మా దేవుడు మీరే మాస్టారు పుస్తక బహూకరణ పొందూరు






**,ప్రజా జ్యోతి న్యూస్ :** మా దేవుడు మీరే మాస్టారు టైటిల్ తో స్థానిక ప్రముఖ రచయిత,నామ విజ్ఞాన వేత్త వాంద్రంగి కొండలరావు,సహ రచయిత నెయ్యిల ఉమామహేశ్వరరావు రాసిన ఈ పుస్తకాన్ని గురువారం స్థానిక ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ సి. హెచ్.ప్రసాదరావుకు బహూకరించారు. రచయిత కొండలరావు నామ విజ్ఞాన వేత్తగా, వ్యాసకర్తగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎనలేని గుర్తింపు పొందారని మేనేజర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,దాత మెండ తవుడు పాల్గొన్నారు.ఈ పుస్తకాన్ని మరింత పరివ్యాప్తి చెందేందుకు గుంటూరులోని అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం వ్యవస్థాపకులు లంక సూర్యనారాయణ ఆమోదంతో పి.డి.ఎఫ్ ను కూడా రూపొందించి విడుదల చేయడం కొసమెరుపు.

## సాయటిక్ పెయిన్ తో బాధపడుతున్న సాయిబాబును పరామర్శించిన విష్వక్సేన్



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్:** జి సిగడం మండలం పెంట గ్రామం లో ఇటీవల సాయటిక పెయిన్ తో బాధపడుతున్న తూర్పు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడుని ఎచెర్ల జనసేన పార్టీ ఇంచార్జి డా. విష్వక్సేన్ పరామర్శించారు. ప్రస్తుత అరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యషులు భూపతి అర్జునరావు ,పైలా శివ, వడ్డద శ్రీనివాసరావు ,పొగిరి అప్పలనాయుడు ,పైడి రాజు, రాంప్రసాద్, బాబాజీ, శ్రీను, నాయుడు ,జనసైనికులు ఉన్నారు.

# ఉపాధి కల్పించండి వలసలు నివారించండి

**కేంద్ర భారీ పరిశ్రమల మరియు ఉక్కు సహాయశాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్రకార్యదర్శి హరిప్రసాద్ యాదవ్**

గుంతకల్లు జూలై 12 (ప్రజా జ్యోతి): అనంతపురం జిల్లాలోని నిరుద్యోగ యువత కు,ప్రజలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలని శనివారం గుంతకల్లు పట్టణంలోని నామల సేట్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఒక సమావేశానికి హాజరైన కేంద్ర భారీ పరిశ్రమల మరియు ఉక్కు సహాయశాఖ మంత్రి వర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వినతి పత్రం అందజేశారు.హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వెనుక బడ్డ కరువు జిల్లా అయిన అనంతపురము జిల్లాలో ఎన్నో వనరులున్న ఉపయోగించుకోక పోవడం వల్లనే నేడు ఈ అనంతపుర ము జిల్లా కరువు జిల్లాగా మారడం జరిగిందని,దక్షిణ భారత దేశం లోని అతి పెద్ద రైల్వే డివిజన్ ఉన్నప్పటికి ఇక్కడ చుట్టూ ప్రక్కల ప్రాంత ములో పరిశ్రమలు నెలకొల్ప లేక పోవడంతో ఉపాది లేక పోవడం వల్ల అనేకమంది విద్యావంతులు,నిరుద్యోగు లుగా మారి వలసలు వెళుచు న్నారని.ఆసియా ఖండములో రెండవ స్పిన్నింగ్ మిల్లు గుంతకల్లు పట్టణము 1951లో నెలకొల్పడం జరిగిందని అనేక రాజకీయ సామాజిక కారణాల వల్ల 1991 లో స్పిన్నింగ్ మిల్లు మూతపడటం 40 సంవత్సరా లు పాటు కొనసాగిన మిల్లు ఒక్కసారిగా మూతపడటంతో మూతపడి నేటికీ 34 ఏళ్ల అవుతున్న వారి కుటుంబాల కు నేటికీ జీవనోపాధి ఆధారం లేక ఇతర రాష్ట్రాలకు వలస లు వెళు తున్నారని నేటివరకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వా లు పారిశ్రామిక వేత్తలు పరిశ్ర మలు నెలకొల్పలేక పోయినార ని అన్నీ రవాణాసౌకర్యములు ఉన్నా పరిశ్రమలు నెలకొల్పలే క పోతున్నారని ప్రభుత్వము ఈ విషయమై పరిశ్రమలు



నెలకోల్పి,అందరికి ఉపాది కల్పించి,న్యాయం చేయగల రని గుంతకల్లు ప్రజలు విన్నవించుకుంటున్నారని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, డాక్టర్ ప్రభాకర్,ఎలక్ట్రికల్ చంద్రశేఖర్,మిమిక్రీ కళాకా రుడు లింగమూర్తి తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి..

**సమిష్టి కృషితోనే డ్రగ్స్ వినియోగాన్ని రూపుమాపగలం.. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

**జూలై 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** డ్రగ్స్ వినియోగం వలన భవిష్యత్తు నాశనమవడంతో పాటు కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతొందని తుడా చైర్మన్,టిటిడి ఎక్స్ ఆఫిషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పరిష్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల పై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా కలెక్టర్ వెంటేశ్వర్,జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్






నరసింహ యాదవ్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఇతర నాయకులు అధికారులతో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం నుంచి ఎంఆర్ పల్లి కూడలి వరకు వందలాదిమంది విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ ను అరికట్టాలంటే సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు పై ప్రజలకు అవగాహన కల్పించినప్పుడే డ్రగ్స్ రహిత సమాజాన్ని చూడగలమన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై అవగాహన

**గుంతకల్లు జులై 13 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని భాగ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోనే కాలనీలలో శనివారము బాల్య వివాహాలు, ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్య క్రమంను వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పిపి యూనిట్ హాస్పిటల్ వైద్య అధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణు గోపాల్ లు స్థానిక ప్రజలకు లింగ వివక్షత,బాల్య వివాహాలు,టీనేజ్ గర్భం మరియు కీటక జనిత వ్యాధు లపై అవగాహన కల్పించారు. మగ పిల్లవాడే వారసుడు మరియు వంశోద్ధారకుడు అనే మూడ నమ్మకాలు మరియు అపోహల కారణంగ స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపో తున్నదని,దీనికి తోడు స్కానింగ్ సెంటర్స్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడ బిడ్డని తేలితే వెంటనే అబార్ష న్లు చేసి స్త్రీల భ్రూణ హత్యల కు పాల్పడుతున్నారని,గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా చేయించిన ప్రోత్సహించిన వారికి గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం వారు శిక్షార్హులని అవగాహన కల్పించారు.బాల్యవివాహాల అత్యంత ప్రమాదకరమని. బాల్య వివాహం శారీరక, మానసిక ఆరోగ్యానికి హానిక రం.అకాల గర్భధారణ వల్ల జబ్బులు,గర్భస్రావాలు పెరుగుతాయని,ఆడ పిల్లల విద్య పాడవడం,ఆర్థిక అవకాశాల లోపం ద్వారా, బాల్య వివాహాల,టీనేజ్ గర్భం ఏర్పడటమే కాక,మాతా శిశు మరణాలు సంభవిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మలత, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఓ అసిస్టెంట్ రియాజ్, డేటా ఆపరేటర్ మోహన్, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న ప్రసాదం పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టం:

**వెంకటలక్ష్మి కృష్ణ దంపతులు**

**గుంతకల్లు జూలై 12 (ప్రజా జ్యోతి):**కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు విశేషాలంకరణతో భక్తులు వారి ఆనందంతో భక్తి భావనను తెలియజేసి సంతోషించారు.పెద్ద సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం అనంతరం అన్నదాన సేవకులు మల్లికార్జున స్వామి మాట్లాడుతూ అన్ని దానాల కంటే శక్తివంతమైనది అన్నం పరబ్రహ్మ స్వరూపం దేవునికి ప్రధాన దానానికి సమానంగా ఉపయోగించబడినది.అన్న దానం అనేది ఆహారాన్ని అందించే పవిత్రమైన సాంప్రదా యం సాంప్రదాయక ఆహారాన్ని అందించడం అని అర్థం అన్నదానం పథకానికి దానం చేయడం ద్వారా ప్రజలు మోక్షాన్ని పొందుతారు అందు లో భాగంగా శనివారం అన్న ప్రసాద వితరణలో 5116 రూ అందించి ఈ పుణ్య కార్యంలో భాగస్వాములైన వెంకట్ లక్ష్మి కృష్ణ దంపతులు పేరు మీదగా కొడుకు అన్నదానం చేయించా రు.గంగా రాజేష్ దంపతులు వారి చేతుల మీదగా ఉన్న ప్రసాదం చేయడం జరిగినది. అనంతరం రాజేష్ మాట్లాడు తూ చాలా సంతోషం ఈరోజు చాలా శుభదినం మాకు ఆ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నప్రసాదం మా చేతుల మీదగా జరగడం మాకు ఎప్పుడు గుర్తుంటుందని వందలాది మందికి అన్నం వడ్డించినందుకు మేము మా ప్రతి బర్తడే పెళ్లిరోజు పిల్లల బర్తడే లు ఇతరత్రా శుభకార్యా లు జరిగినప్పుడు మేము తప్పకుండా లక్ష్మీనారాయణ స్వామి నిత్యసేవకు మరియు అన్న ప్రసాద వితరణకు మా వంతు సహకారం అందిస్తా మని తెలియజేస్తూ మాకి అవకాశాన్ని కలిగించిన దేవస్థానం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాన సేవకులు శివరత్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆలయ నిత్య అన్నదాన




ప్రసాదంలో మీ ఇంటి నందు ఏ శుభకార్యాలు జరుగుచున్న స్వామి అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందాలని నిత్య అన్న ప్రసాద వితరణలో కూడా భాగస్వాములు కావాలని కోరుచున్నాము ఓం నమో నారాయణాయ ఈ కార్యక్రమంలో సులోచన శశివర్ధన్ మురళి నారాయణ అరుణ్ అన్నదాన సేవకులు పాల్గొనడం జరిగినది.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిన్న సుబ్బన్న జిల్లా నాయకుడు కదిరప్ప సమక్షంలో కమిటీ సభ నిర్వహించడం జరిగినది

**ప్రజా జ్యోతి రిపోర్టర్ జిల్లా బ్యూరో సుబ్బు** రాష్ట్ర నాయకుడు చిన్న సుబ్బన్న జిల్లా నాయకుడు కదిరెప్ప వీరి సమక్షంలో మండల కమిటీ నిర్మించి గార్లదిన్నె కు చెందిన మాదిగ రాజు ని గార్లదిన్నె మండల అధ్యక్షులు గా నిర్వహించడం జరిగింది ఈ కమిటీ లో పాలు కొన్న యూత్ జై భీమ్ రాజేష్ జై భీమ్ గార్లదిన్నె కదిరెప్ప ఈ కమిటీలో గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు యూత్ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వారీగా తరలివచ్చారు



## న్యూఢిల్లీ రైల్వే బోర్డు ట్రాక్షన్ సభ్యులు విజయ్ ప్రతాప్ సింగ్ ఘనంగా సన్మానించిన: జి.ఏ. నజీర్



**గుంతకల్లు జూలై 12 (ప్రజా జ్యోతి):** న్యూఢిల్లీలో రైల్వే బోర్డు ట్రక్షన్ సభ్యులుగా సేవలు అందిస్తున్న విజయ్ ప్రతాప్ సింగ్ శనివారం గుంతకల్లు డివిజన్ పరిధిలో గల గుత్తి డిజిల్ లోకో షెడ్ ను సందర్శించారు .ఈ సందర్భంగా గుంతకల్లు ఐటీసీ లైసెన్సీ జి.ఎ నజీర్ విజయ్ ప్రతాప్ సింగ్ ను గుంతకల్లు రైల్వే గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా వేసి అయినను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఏ.నజీర్ మాట్లాడుతూ విజయ్ ప్రతాప్ సింగ్ ఒక దూరదృష్టి గల, ప్రగతిశీల అధికారి అని, ఆయన 201718 సంవత్సరంలో గుంతకల్లు డివిజన్ లో డివిజనల్ రైల్వే మేనేజర్ (డి ఆర్ ఎం)గా సేవలందించారు. అప్పుడు ఆయనతో నాకు అత్యంత సన్నిహితంగా పనిచేసే అవకాశం లభించింది.స్నేహ పూర్వకంగా ఆయనతో మంచి అనుబంధం ఏర్పడిందని, ఆయన లోని ఆదరణీయ స్వభావం,నేతృత్వ గుణాలు, సేవాప్రవృత్తి ప్రతి ఒక్కరిపై మంచి ప్రభావం చూపాయి. ఆయన నాయకత్వంలో గుంతకల్లు డివిజన్ ఆదాయ వృద్ధిలో మరియు ఆపరేషనల్ ప్రామాణికతలో గణనీయమైన పురోగతిని సాధించింది.అలా గే,కొత్తగా గుంతకల్లు రైల్వే స్టేషన్ రూపకల్పనలో మరియు అభివృద్ధిలో కీలక పాత్ర ఆయన పోషించారు.ఇది ఆయన దూరదృష్టిని మరియు మౌలిక సదుపాయాల అభివృ ద్ధిపై ఉన్న నిబద్ధతను చూపిస్తుంది.ప్రస్తుతం రైల్వే బోర్డు న్యూ ఢిల్లీ లో ట్రాక్షన్ సభ్యులుగా సేవలందిస్తున్న విజయ్ ప్రతాప్ సింగ్ శనివా రం గుంతకల్లు డివిజన్ పరిధిలో గల గుత్తి డీజిల్ లోకో షెడ్ ను తన అధికారిక పర్యటనలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గత సేవలను గౌరవిస్తూ గుంతకల్లు రైల్వే గెస్ట్ హౌస్ లో కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందని నజీర్ అన్నారు.

## అందుబాటులో యాంటి స్నేక్ వీనం

**తాడివలస , కింతలి పి.హెచ్.సి లో, పొందూరు సి.హెచ్.సి లలో అందుబాటులో కలదు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి తాడివలస డాక్టర్ నవీన్ కుమార్**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం స్థానిక సి.హెచ్.సి, తాడివలస, కింతలి పి.హెచ్.సి లలో యాంటి స్నేక్ వీనం అందుబాటు లో ఉందని తాడివలస పి.హెచ్.సి డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. రానున్న వార్షా కాలంలో పాములో అధిక సంఖ్యలో సంచరించే అవకాశం ఉందని అన్నారు. పంట పొలాల్లో ,ఇండ్లలో ఎప్పటికప్పుడు కొంతమంది ఎక్కువగా పాము కాటుకు గురి కావడం చూస్తూ ఉంటామని పాము కాటుకు గురైన వారు ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా తమకు అందుబాటు లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆంటీ స్నేక్ వీనం వేయించుకోవాలని ప్రజలకు సూచించారు. తద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చునని తెలిపారు.ద

## పదవ తరగతిలో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన.. మన్విత ను నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు ఘన సత్కారం...



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 11** పోలవరం మండలం సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ నందు 2024బి 25 సంవత్సరంలో 10వ తరగతిలో మండల ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత (585/600) సాధించిన ద్రాక్షారపు మన్విత కి నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పూలమాలతో శాలువాతో మన్విత ను ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ... మన్విత మరిన్ని విజయాలు సాధించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, మాన్విత తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరణ

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 11** పోలవరం మండలం గూటాల గ్రామంలో అఖండ గోదావరి నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ విజయ కనకదుర్గా దేవి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా అమ్మవారికి ఆషాఢ మాస సారె చీర, గాజులు, పసుపు ,కుంకుమ, స్వీట్లు గ్రామస్థులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం లో మహిళలు సామూహిక లలితా సహస్ర నామ పారాయణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలి.

**పోడూరు / ఆచంట, జులై 12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఒక ప్రక్క వర్షాలు రాక మరోవైపు సాగునీరు అందక నారుమళ్లు ఎండిపోతున్నా అధికారులకు పట్టించుకోవడంలేదని రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట పార్టీకార్యాలయంలో శనివారం సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు కుసుమే జయరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గోపాలన్ పాల్గొని మాట్లాడుతూ కోడేరు బ్యాంకు కెనాల్ నుండి సాగునీరు సరిగా అందడం లేదని రైతులు వేసిన నారుమళ్ళకు నీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రక్క గోదావరిలో నీరు పుష్కలంగా ఉన్న, పంట బోదులలో ఆయిల్ ఇంజన్లు వేసి రైతులు నీరు తోడుకోవలసిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. కాలువల్లో నీటిమట్టాలు పడిపోవడంతో నాట్లు వేసేందుకు అణువుగా దమ్ములు చేసే పరిస్థితి లేదని అన్నారు. పంట బోదులు పుడుకు పోవడం ప్రధాన కాలువలు నుంచి పిల్ల కాలువలకు పూర్తిస్థాయిలో నీరు విడుదల కాకపోవడంతో చివరి భూములు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అరకొరగా నాట్లు వేసినవి కూడా ఎండి పోతున్నాయని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావుమాట్లాడుతూస్మార్ట్ మీటర్లు కు వ్యతిరేకంగా ఈ నెల 15 వ తేదీ మంగళవారం జరిగే కార్యక్రమం లో పార్టీ సభ్యులు మండల కమిటీ సభ్యులు ఉదయం ఏడు గంటలకు సిపిఎం కార్యాలయంకు చేరుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, ఎస్ వి ఎస్ ఎన్ శర్మ, గుత్తుల రంగారావు తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

**కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే సాంబశివరావు**
**బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లు వేగవంతం**

**బాపట్ల జూలై 12 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడంపై కలెక్టర్ జె.వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు అధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులు నిరుత్సాహపడకండని, పండిన పొగాకును ప్రభుత్వం సంపూర్ణంగా కొనుగోలు చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఇప్పటికే ఉన్న 6 కొనుగోలు కేంద్రాలతో పాటు, జూలై 14న చిన్నగంజాం, మార్టూరు, అడుసువల్లి, జూలై 16న సంతమాగులూరు, తమ్మవరం కేంద్రాలు ప్రారంభమవనున్నాయి. త్వరలో మరో 7 కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. మొత్తంగా 18 కేంద్రాల ద్వారా రోజుకు 600 టన్నుల కొనుగోలు లక్ష్యంగా యంత్రాంగం పని చేయనుంది.రైతులకు ముందస్తుగా షెడ్యూల్ సమాచారం ఫోన్ మెసేజ్‌ల ద్వారా అందించనుండగా, కొనుగోలు కేంద్రాల్లో భద్రత, గిడ్డంగుల ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, రెవిన్యూ పోలీసు పర్యవేక్షణ తప్పనిసరి చేయనున్నారు.జూలై 16న ప్రైవేట్ కొనుగోలుదారులతో సమావేశం, ప్రభుత్వ స్టాక్‌పై ఆడిట్ విధానం అమలు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రైతుల వద్ద నుంచి ప్రైవేట్ కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పండుగుళ్ల ఆకు ధర కేజీకి, 30 నుండి40 రూపాయలుగా నిర్ణయించే అవకాశముంది. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డీయం కరుణశ్రీ, వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ ఏడి రమేష్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తుతో జీవితాలు చిత్తు:

**ఎక్సైజ్ సిఐ మద్దాల శ్రీనివాసరావు**
**మాదక ద్రవ్యాల వినియోగం హానికరం**
**మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన**
**ప్రజలు సహకరించాలంటూ విజ్ఞప్తి**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ జులై - 12 :** మత్తు పదార్థాల వినియోగంతో బంగారు జీవితాలు చిత్తవుతాయని పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు అన్నారు.పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం గంజాయి, నాటుసారా ఆల్కహాల్, డ్రగ్స్ వంటి మాదక దవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాలకొల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలకొల్లు ఎర్ర వంతెన వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మద్దాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మద్యానికి బానిస కావడం బాధాకరమన్నారు. యువత మాదకద్రవీయులకు దూరంగా ఉండాలని కోరారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ బానిస కావడంతో బంగారు భవిష్యత్తు అంధకారమయం ఆవుతుందన్నారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మా దగ్గర నిషేధంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టింది అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని గుర్తించి గంజాయి, నాటు సారా, డ్రగ్స్ విక్రయాలపై పోలీసు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఇవ్వాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎక్సైజ్ ఎస్ ఐ మహేష్, సిబ్బంది, ప్రజలు యువత పాల్గొన్నారు.




# భూతగాధలోతెలుగుదేశం పార్టీ కార్యకర్తగుమ్మడి లక్ష్మణరావుపైవై.యస్సార్ పార్టీ నాయకులు దాడి తీవ్ర గాయాలు. ఆస్పత్రి పాలు. పోలీస్ ఫిర్యాదు.

**అనంతగిరి మండలం జూలై 12. న్యూస్.రిపోర్టర్ శంకర్.** భూతగాదాలకు నిలయంగమారింది భీంపోలు పంచాయితీ.నిత్యం భూసమస్యలమీదే అనంతగిరి పోలీస్ స్టేషన్కుఫిర్యాదులు వస్తూ ఉంటాయి. భూతగాదాలతో గిరిజనులు సతమతమవుతూ జీవనం సాగిస్తున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో.ఎవరుహత్యకు బలి కావలసి వస్తుందో భయానకమైన వాతావరణంలో భీం పోలు పంచాయతీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు అనేది చెప్పక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. బీంపోపూలుపంచాయితీ.బీంపోలు గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మణరావు. మామిడి అప్పలకొండ రెండు కుటుంబాలకు సంబంధించి భూ సమస్య మీద గత కొంతకాలంగా తగాదాలు జరుగుతున్న నేపథ్యంలో 10.వ తేదీ.గురువారం నాడు బీంపోలుగ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు పంచాయతీ ఉప సర్పంచ్ మామిడి అప్పలకొండ కుటుంబ సభ్యులు ఏకమై అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుమ్మడి లక్ష్మణరావు పై మారణాయుధాలతో అకస్మాత్తుగా దాడి చేయడంతో కార్యకర్త లక్ష్మణరావు చెయ్యి విరిగింది.లక్ష్మణరావు నుహత్య చేసేందుకే ఈ దాడి జరిగిందని దాడి చేసిన వ్యక్తులు మామిడి అప్పలకొండ. రాధమ్మ తామరపల్లి అప్పారావు.సిరగం అశోక్.దాడీకి ముఖ్యసూత్రధారులు వీరమల్లు శివ మాజీ సర్పంచ్. తామరపల్లి రాము. గంటా సతీష్.చిన్నయ్య. తదితరులు పైన గుమ్మడి లక్ష్మణరావు కుటుంబ సభ్యులు లిఖితపూర్వకముగా శనివారం నాడు అనంతగిరి పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో దాడి చేసిన వారు పేర్లు సూత్రధారుల పేర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు కుటుంబ సభ్యులు ప్రజా జ్యోతి దినపత్రికకు వివరాలు అందించి మాట్లాడుతూ.భూ సమస్య కోర్టు పరిధిలో ఉందని అప్పటినుండి భూ వ్యవసాయ పనులు మానేయడం జరిగిందని అయినప్పటికీ.సదర వ్యక్తులు మాకుటుంబ పై దాడి జరిపి హత్య చేసేందుకు కుట్రపన్నారని గుమ్మడి అప్పలకొండలు తెలిపారు. న్యాయం కోరుతూ పోలీస్ స్టేషన్నుఆశ్రయించడం జరిగిందన్నారు తీవ్ర గాయాలు పాలైన వ్యక్తి విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వివరించారు




## పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కుల అందజేత




**బాపట్ల జూలై 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 14, లక్షల,15, వేల, 822,రూపాయల విలువ గల చెక్కులను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతి పేద కుటుంబానికి వైద్యానికి తోడుగా ప్రభుత్వ సహాయం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వైద్య రంగంలో మరింత నాణ్యతతో. అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ నిధులు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు.ఇది ప్రారంభం మాత్రమే, మిగిలిన అర్హులకు కూడా త్వరలో సహాయం అందించనున్నామని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నూతన మండల కార్యదర్శులఎన్నికైన

**రెండోసారి మండల సిపిఐ కార్యదర్శిగా ఎన్నికైన**
**షేక్ సుల్తాన్ బాషా సిపిఐ మండల సహాయ**
**కార్యదర్శులుగా ఎన్నికైన సి.సూరా రెడ్డి హనుమేష్‌జి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ నియోజకవర్గంలో స్థానిక పత్తికొండ సిపిఐ కార్యాలయంలో సిపిఐ 14వ మహా సభను సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి పత్తికొండ నియోజక వర్గపు పరిధిలోని ఐదు మండలాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.అనంతరం ఐదు మండలాలకు సంభందించిన నూతన మండల కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది.తగ్గలి మండల కార్యదర్శిగా షేక్ సుల్తాన్ భాషను,మండల సిపిఐ సహాయ కార్యదర్శి గా పెండేకల్ ఆర్ ఎస్ స్టేషన్ నుంచి సిపిఐ నాయకులు సూరా రెడ్డిని,అదేవిధంగా మండల సిపిఐ రెండవ సహాయ కార్యదర్శిగా ఎద్దుల దొడ్డి హనుమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి సుల్తాన్,సహాయ కార్యదర్శులు సి.సూరా రెడ్డి,హనుమేశ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీకి సేవలందించినందుకు మా సేవలను గుర్తించి సిపిఐ పార్టీ పెద్దలు రామకృష్ణ,రామచంద్రయ్య నేతృత్వంలో మమ్మలను గుర్తించి భాద్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకులకు ముఖ్య కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని కుమారుడు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జులై 12** రామాపురం మండలం రాచపల్లి గ్రామం గంగనేరులో టిడిపి కార్యకర్త షేక్ ఖాదర్ వలీ కుమారుడు హుస్సేన్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రికి గ్రామ ప్రజలు బాణసంచాలు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండల టిడిపి నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు

## ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్డీటి సెట్ పరీక్షలను యధా విధిగా నిర్వహించేందుకు కృషి చేయాలి సిపిఐ నాయకులు


**రామచంద్రయ్య ,రొల్ల పాడు పి వెంకటేష్,నభి రసూల్**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని పేద ప్రజల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపిన స్వచ్ఛంధ సంస్థ అయినటువంటి ఆర్ డి టీ సంస్థ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా పదో తరగతి లో మంచి మార్కులు తెచ్చుకున్న పేద కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను అందివ్వడం కోసం ఆర్ డి టీ సెట్ నిర్వహించి సెట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులను మంచి కార్పొరేట్ కళాశాలల్లో చదివిస్తూ పేదలకు మంచి చేయుతానందిస్తున్న ఆర్డిటి సెట్ ను కేంద్ర ప్రభుత్వం వారు నిలిపివేయడం బాధాకరమైన విషయమని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్డీటి సెట్ పరీక్షలను యధా విధిగా నిర్వహించేందుకు కృషి చేయాలని తుగ్గలి మండల సిపిఐ నాయకులు రాష్ట్ర సిపిఐ నాయకులు రామకృష్ణకు పత్తికొండ సిపిఐ నాయకులు రామచంద్రయ్య నేతృత్వంలో అర్జిని ఇవ్వడం జరిగిందని మండల సిపిఐ నాయకులు రొల్ల పాడు పి వెంకటేష్,నభి రసూల్ తెలియజేశారు.

# రోజ్ గార్ మేళాలో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన ల భారీ పరిశ్రమల మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ

## 16వ ఉపాధి మేళాను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగిన కార్యక్రమాలలో ఎంపికైన అభ్యర్థులకు 51,000 కు పైగా నియామక లేఖలు పంపిణీ








**గుంతకల్లు జులై 12 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్లులో రోజ్‌గార్ మేళా కింద కేంద్ర ప్రభుత్వ నూతన ఉద్యోగులకు భారత ప్రభుత్వ భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ నియామక పత్రాలను అందజే శారు.దక్షిణ మధ్యప్రదేశ్ అధికార పరిధిలోని గుంతక ల్లు,సికింద్రాబాద్ మరియు గుంటూరుతో సహా 47 ప్రదేశా లలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతీయ స్థాయిలో 16వ రోజ్‌గార్ మేళాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు.ఈ సందర్భం గా కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా చేరిన 51,000 మందికి నియామక పత్రాలు పంపిణీ చేయబడ్డాయి. భారత ప్రభుత్వ భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రోజ్‌గార్ మేళా కింద కేంద్ర ప్రభుత్వం నుండి కొత్తగా ఎంపికైన 88 మంది ఉద్యోగుల కు శనివారం జూలై 12, 2025న గుంతకల్లోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ఇతర ప్రముఖుల సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు.గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా మరియు రైల్వేలు మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు.ప్రధానమంత్రి మాట్లాడు తూ,భారత ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో ఈ యువతకు కొత్త బాధ్యతల ప్రారంభాన్ని ఈరోజు సూచిస్తుందని నొక్కి చెప్పారు. వివిధ విభాగాలలో తమ సేవలను ప్రారంభించినందుకు యువకులను ఆయన అభినం దించారు, విభిన్న పాత్రలు ఉన్నప్పటికీ,వారి ఉమ్మడి లక్ష్యం "పౌరుడు ముందు" అనే సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన జాతీయ సేవ అని ఆయన నొక్కి చెప్పారు.భారత దేశపు సాటిలేని బలాలను ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. జనాభా మరియు ప్రజాస్వా మ్య పునాదులు.ప్రపంచం లోనే అతిపెద్ద యువ జనాభా మరియు అతిపెద్ద ప్రజాస్వా మ్యం కలిగిన భారతదేశం, దేశీయంగా మరియు ప్రపంచ వేదికపై భవిష్యత్తును రూపొందించే ప్రత్యేక సామర్థ్యా న్ని కలిగి ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఈ విస్తారమైన యువశక్తి భారతదేశానికి గొప్ప రాజధాని అని, ఈ మూలధనా న్ని దీర్ఘకాలిక శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా మార్చే ప్రయత్నాలలో ప్రభుత్వం దృఢంగా ఉందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.ఉపాధి రంగంలో అభివృద్ధి చెందు తున్న దృశ్యాన్ని ప్రస్తావిస్తూ, 21వ శతాబ్దంలో ఉద్యోగాల స్వభావం వేగంగా పరివర్తన చెందుతోందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఆవిష్కరణలు, స్టార్టప్‌లు మరియు పరిశోధ నల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,భారతదేశంలో పెరుగుతున్న పర్యావరణ వ్యవస్థ యువత పెద్ద కలలు కనే శక్తినిస్తుందని ఆయన మాట్లాడారు. కొత్త తరం పట్ల తన వ్యక్తిగత గర్వం మరియు విశ్వాసాన్ని పంచుకున్నారు, యువత ఆశయం, దార్శనికత మరియు కొత్తదాన్ని సృష్టించా లనే బలమైన కోరికతో ముందుకు సాగుతున్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుంతకల్లులో మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడు తూ, రైల్వేలు, పోస్టల్, బ్యాంకింగ్ రంగాలలో 51000 మందికి పైగా నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి లభించిందని,ఈ యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వారు సేవలను అందించడానికి మారుమూల ప్రాంతాలకు చేరుకుంటారు మరియు సంస్థకు ప్రోత్సాహాన్ని ఇస్తారు. వారు దేశానికి సేవ చేయగల వేదికను కలిగి ఉన్నారు. మరియు "పౌరుడే ముందు" అని వారు గుర్తుంచుకోవాలి అని ఆయన అన్నారు. స్వావలంబన కలిగిన అభివృద్ధి చెందిన భారతదే శాన్ని తయారు చేయడంలో యువత సామర్థ్యాన్ని మరి యు సామర్థ్యాన్ని పెంపొందిం చడమే ఈ లక్ష్యం,ఇది భారత దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. అంతకుముందు, డిఆర్‌ఎం చంద్ర శేఖర్ గుప్తా స్వాగత ప్రసంగం చేశారు.

# నిరుపయోగంగా ఉన్న రాయచోటి వ్యవసాయ మార్కెట్ యార్డును వినియోగంలోకి తేవాలి

## యార్డులో మామిడి,టమోటా, తదితర పంటల అమ్మకాలు,కొనుగోలులకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి రాయచోటి మార్కెటింగ్ యార్డ్ లో దాశాబ్దాలుగా కొనసాగుతున్న నిర్లిప్తత వైఖరిని ప్రభుత్వం తొలగించాలి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మార్కెట్ యార్డును వినియోగంలోకి తెచ్చి స్థానిక రైతులకు, ప్రజలకు సౌకర్యం కల్పించాలిరాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి






**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జులై 12** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ నడిబొడ్డులో విశాలమైన స్థలం,భవనాలు కలిగిన రాయచోటి వ్యవసాయ మార్కెట్ యార్డును నిరుపయోగంగా లేకుండా వినియోగంలోకి తేవాలనిఇక్కడ మామిడి,టమోటా, తదితర పంటల అమ్మకాలు,కోనుగోలులకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. రాయచోటి మార్కెటింగ్ యార్డ్ లో దాశాబ్దాలగా కోనసాగుతున్న నిర్లిప్తత వైఖరిని ప్రభుత్వం తోలగించాలని ఆయన కోరారు.రాయచోటి ప్రాంతంలో వ్యాపారులు మామిడికాయ మండీలు మండలానికి సుమారు 10 ఏర్పాటు చేసుకొని సిండికేట్ గా ఏర్పడి రైతుల నుండి కమీషన్, షూట్, వారు వ్రాసిందే, చెప్పిందే రేటు గా అన్నివిధాలా రైతులను దోపిడీ చేస్తూన్నరని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.అదే రాయచోటి మార్కెట్ యార్డులో వేలంపాట ద్వారా మామిడి అమ్మకాలు కోనుగోలు చేస్తే రైతులకు మోసాలు జరగకుండా నివారించవచ్చుని ఆయన తెలిపారు. రాయచోటికి సమీపంలోని తిరుపతి, బంగారుపాళెం తదితర మార్కెట్ యార్డులో వేలంపాట ద్వారా అమ్మ కాలు జరుగుతున్నట్లు రాయచోటిలో కూడా నిర్వహించాలని ఆయనకోరారు. రాయచోటి, లక్కిరెడ్డి పల్లెరామాపురం ,వీరబల్లి, సుండుపల్లె, చిన్నమండెం,గాలివీడు మండలాల్లో టమోటా పంట విస్తారంగా రైతులు పండస్తున్నప్పటికి ఈ మండలాల్లో ఎక్కడా కూడా టమోటా మార్కెట్ ప్రత్యేకంగా లేనందున కలకడ, గుర్రం కొండ, మదనపల్లె మార్కెట్ లకు టమోటా రైతులు వ్యయప్రయాసలు ఓర్చి వెళ్ళవలసి వస్తుందని ఆయన తెలిపారు.అన్నమయ్య జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రాయచోటి వ్యవసాయ మార్కెట్ యార్డును వినియోగంలోకి తెచ్చి స్థానిక రైతులకు, ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చరిత్రలో లిఖింపదగ్గ ప్రాంతం అమరావతి

**విజన్ 2040 నాయకుడు చంద్రబాబు**
**మాజీ మంత్రి వసంత నాగేశ్వరావు**




**నందిగామ, జూలై 12 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని ఐతవరం గ్రామంలో మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరావు తన నివాసంలో శనివారం మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వసంత మాట్లాడుతూ ముందుగా కొంతమంది నాయకులు రాజధానికి వేల ఎకరాలు ఎందుకు అని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు.విజన్ 2040 అమరావతి రాజధాని భవిష్యత్తు కోసం 40 వేల ఎకరాలు భూమి అవసరం అని భవిష్యత్తు తరాలు దృష్టిలో పెట్టుకుని ముందుచూపు ప్రధాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చాలా గొప్పదని పేర్కొన్నారు.అమరావతి అనేది ఈ కాలంనాటి రాజధాని కాదు - శాతవాహన కాలం నాడే రాజధాని అమరావతి అని గుర్తు చేశారు.ఇక్కడి నుండి విదేశాలకు వెళ్లడం కాదు విదేశాలే అమరావతికి వచ్చేటట్లు ఉండాలి. అలాంటప్పుడు 40 వేల ఎకరాలు చాలా అవసరమని పలువురు విషయాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెద్ద పెద్ద పరిశ్రమలు సమృద్ధిగా వనరులు కల్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. హైదరాబాదు నుండి రాజధాని లేక ఉత్త చేతులతో వచ్చామని చంద్రబాబు తన మేధస్సుతో రాజధానిని అమరావతిగా ఏర్పాటు చేసి అహర్నిశలు శ్రమిస్తున్నారని పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత ఒక చంద్రబాబు నాయుడుది అని తెలిపారు. ఇప్పటివరకు 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్న అని ప్రతి ఒక్క రైతుని గుర్తు చేసుకున్నారు. గత ప్రభుత్వం విమర్శలు తప్ప అభివృద్ధి జరగలేదని రాజధాని పేరుట కాలయాపన చేశారని జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డారు. రాజధాని అమరావతి అభివృద్ధి చెందితే దేశాలే మన వైపు చూస్తాయని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పలు విషయాలపై మీడియాతో అయన చర్చించారు.

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి మండలాధ్యక్షులు



**జూలై 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును, శనివారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్.., కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సారథులను చిత్తూరు ఎంపీకి పరిచయం చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, తవణంపల్లి మండలాధ్యక్షులు వెంకటేష్ చౌదరి,ఐరాల మండలాధ్యక్షులు హరి బాబు నాయుడులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పనిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్త మండలాధ్యక్షులు ఎంపీ, ఎమ్మెల్యేలను దుశ్శాలువా, గజమాలతో సత్కరించారు.

**పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని ప్రసాదరావుకు విజ్ఞప్తి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే**

పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు సానుకూలంగా స్పందించారు. పూతలపట్టు అభ్యున్నతికి తన సహాయ సహకారాలు అందించేందుకు వెనకాడబోనని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి భరోసానిచ్చారు. చిత్తూరు ఎంపీని కలిసిన వారిలో పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబు రావు,సురేంద్ర నాయుడు, దేవాజీ,దాము,అర్జున,జ్ఞాను చౌదరి,ధరణి,మాధవరావు, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలి






**నందిగామ, జూలై 12 (ప్రజాజ్యోతి)** నందిగామలో క్రైమ్ డీసీపీ మహేశ్వర రాజు శనివారం క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సబ్ డివిజన్ పోలీసు లు తమ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పరిధిలో నిత్యం ఈగల్ టీంలు టాస్క్ ఫోర్స్ టీంలు తనిఖీలు నిర్వహిస్తాయని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మహిళల భద్రత పై స్కూల్ మరియు కాలేజీలకు వెళ్లే విద్యార్థినిలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్స్ కాలేజీలు వద్ద శక్తి టీంలు నిరంతరం నిఘా ఉంటుందని స్ప ప్రజలు తమకు ఎటువంటి సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించవచ్చని ప్రజల సమస్యలు పరిష్కరించడానికే పోలీసులు ఉన్నారని తెలిపారు అదే విధంగా ట్రాఫిక్ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన అన్నారు ఈ క్రైమ్ కార్యక్రమంలోలో ఏసిపి తిలక్ నందిగామ సిఐ వైవి ఎల్ నాయుడు రూరల్ సీఐ చవాన్ జగ్గయ్యపేట సిఐ నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల సిపిఐ

**కార్యదర్శిగా మూడవసారి టి కృష్ణ ఎన్నిక.....**
**హర్ష వ్యక్తం చేసిన**
**ఏఐఎస్ఎఫ్ మాజీ మండల కన్వీనర్ హరికృష్ణ,**



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జులై 12** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శిగా మూడవసారి ఎన్నిక కావడం జరిగినది వెల్దుర్తి మండల పరిధిలోని సుదే పల్లె గ్రామానికి చెందిన మానికింది మాదన్న రెండో కుమారుడు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ సంఘంలో పదో తరగతి చదువుకున్న రోజుల్లో సభ్యత్వం తీసుకొని, ఉద్యమాలకు ఆకర్షితయ్యారు, ఇంటర్మీడియట్, డిగ్రీ డోన్ లో పూర్తి చూసుకొని పీజీ ద్రావిడ యూనివర్సిటీ కుప్పంలో జిల్లాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేసి, ప్రస్తుతం వెల్దుర్తి మండల కార్యదర్శి గా సాగుతూ, మూడవసారి ఎన్నిక కావడం పట్ల, ఏఐఎస్ఎఫ్ మాజీ మండల కన్వీనర్ హరికృష్ణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్న మధు లు, మాజీ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మనోహర్,ఎల్ల రాముడు, మహేష్, హర్ష వ్యక్తం చేశారు,

## రామకొండలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్

**మసాల శ్రీనివాసులు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం రామకొండ గ్రామపంచాయతీ లోని ఆర్ ఎస్ పెండేకల్ స్టేషన్లో పత్తికొండ నియోజక వర్గపు శాసన సభ్యులు కేఈ.శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల కమిటీ ఆదేశాల మేరకు ఆర్ఎస్ పెండేకల్ స్టేషన్ లో రామకొండ మాజీ సర్పంచ్ మసాల శ్రీనివాసులు ఆద్వర్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంవత్సరం కాలం అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తల్లికి వందనం,ఉచిత గ్యాస్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం,వృద్ధాప్య, వితంతు,వికలాంగుల పింఛన్ల గురించి వివరించారు.అదేవిధంగా గ్రామంలో ఉన్న అర్హులైన లబ్ధి దారులకు ఏయే పథకాలైతే ప్రజలకు అందలేదో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మై టిడిపి యాప్ ద్వారా టిడిపి కేంద్ర కార్యాలయానికి పంపడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల ప్రధాన కార్యదర్శి రామకొండ గ్రామ మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు,ముస్లిం మైనారిటీ నాయకులు డి.ఖాసిం వలి, రామకొండ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్ నాగరాజు,టీడీపీ కార్యకర్తలు జాలవాడీ బోయ ప్రసాద్,హరిజన చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com